**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 06-12-2018.**

# 56వ హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం - 2018

56వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం ది.6.12.2018న విజయవాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు సాయుధులైన హోంగార్డుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి, 56వ హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, పరేడ్ కంపెనీ కమాండర్‌గా శ్రీ ఎన్.సాయి కుమార్, హెచ్.జి-116 సారధ్యం వహించగా, సాయుధులైన హోంగార్డులు చక్కటి లయబద్దంగా కవాతు నిర్వహించి అలరించడం జరిగింది. కవాతు అనంతరు పోలీస్ మీషనర్ గారు తన సందేశాన్ని అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిస్వార్ధ సేవ దృఢ నిశ్చయంగా హోంగార్డులు నిష్కామ సేవ చేస్తున్నారని, స్వచ్ఛంధ సేవా సంస్థలో భాగస్వాములై సమాజసేవలో, శాంతి భద్రతలు పరిరక్షిండంలో పోలీసులతో కలసి అన్ని రకాలుగా వారు సేవలందిస్తున్నారన్నారు. 1963 సం॥లో హోంగార్డు వ్యవస్థ ఆవిర్భవించినదని, స్వచ్ఛంద సేవా సంస్థగా ఏర్పాటైన హోంగార్డు విభాగం ప్రస్తుతం పోలీసు శాఖలో అంతర్భాగంగా నిలిచి పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తూ సమాజానికి సేవలు అందిస్తున్నారన్నారు. ప్రస్తుతం విజయవాడ నగరంలోని 1050 మంది హోంగార్డులు వి.ఐ.పి.ల, శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్దీకరణ, క్రైం నియంత్రణ, పోలీసు అంతర్గత భద్రత, డ్రైవర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్‌లుగా, దసరా ఉత్సవాలు, వినాయక చవితి, భవానీ దీక్షలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో భద్రత కొరకు మరియు అనేక సాంకేతిక విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారని ఆయన అభినందించారు. అలాగే మొత్తం 15 శాఖల్లో హోంగార్డుల సేవలు వినియోగించబడుతున్నట్లు ఆయన వివరించారు.

అనంతరం హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన పురుషుల మరియు మహిళా హోంగార్డులకు ప్రధమ, ద్వితియ, తృతియ బహుమతులు అందిచారు.

**గెలుపొందిన వారి వివరాలు:**

**పురుషుల డిస్కస్‌త్రో:**

1) ప్రధమ బహుమతి డి.శ్రీనివాస రెడ్డి, హెచ్.జి-687
2) ద్వితియ బహుమతి యమ్.సునీల్, హెచ్.జి-1082
3) తృతియ బహుమతి జి.నాగరాజు, హెచ్.జి-832

**మహిళల డిస్కస్‌త్రో:**

1) ప్రధమ బహుమతి ఎస్.యసోధ, డబ్ల్యూ.హె.జి-493
2) ద్వితియ బహుమతి టి.అరున కుమారి, డబ్ల్యూ.హె.జి-512
3) తృతియ బహుమతి యమ్.రాజేశ్వరి, డబ్ల్యూ.హె.జి-589

**పురుషుల షార్ట్‌పుట్:**

1) ప్రధమ బహుమతి వై.వి.నాగేశ్వర రావు, హెచ్.జి-225
2) ద్వితియ బహుమతి యమ్.సునీల్, హెచ్.జి-1082
3) తృతియ బహుమతి జి.బాల కృష్ణ, హెచ్.జి-733

**మహిళల షార్ట్‌పుట్:**

1) ప్రధమ బహుమతి ఎస్.యసోధ, డబ్ల్యూ.హె.జి-493
2) ద్వితియ బహుమతి టి.అరున కుమారి, డబ్ల్యూ.హె.జి-512
3) తృతియ బహుమతి యమ్.రాజేశ్వరి, డబ్ల్యూ.హె.జి-589

**పురుషుల 100 మీటర్లు పరుగు:**

1) ప్రధమ బహుమతి జి.బాల కృష్ణ, హెచ్.జి-733
2) ద్వితియ బహుమతి వై.వి.నాగేశ్వర రావు, హెచ్.జి-225
3) తృతియ బహుమతి జె.సుధాకర్ నాయక్, హెచ్.జి-111

**మహిళల 100 మీటర్లు పరుగు:**

1) ప్రధమ బహుమతి ఎస్.యసోధ, డబ్ల్యూ.హె.జి-493
2) ద్వితియ బహుమతి యమ్.నాగ చందు, డబ్ల్యూ.హె.జి-314
3) తృతియ బహుమతి టి.అరున కుమారి, డబ్ల్యూ.హె.జి-512

(మిగతాది తరువాత పేజీలో...)

అనంతరం హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విజయవాడ నగరంలో పని చేస్తు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు నగదు గల చెక్‌లను వారి కుటుంభాలకు అందిచారు.

**<u>చనిపోయిన హోంగార్డు కుటుంబాల వివరాలు:</u>**

1) తాళ్ళూరి పద్మజా, డబ్ల్యూ.హె.జి-1042, విజయవాడ, జిల్లా జైలులో విధులు నిర్వహిస్తు ది.08.04.2018న చనిపోయినందున తన భర్త గారైన యమ్.రాంబాబుకు రూ.3,99,000/- కలిగిన నగదు చెక్‌ను అందించడం జరిగింది.

2) కె.శ్యామ్ ప్రసాద్, హెచ్.జి-181, విజయవాడ, దుర్గా గుడిలో విధులు నిర్వహిస్తు ది.18.03.2018న చనిపోయినందున తన భార్య అయిన కె.మునమ్మకు రూ.4,02,200/- కలిగిన నగదు చెక్‌ను అందించడం జరిగింది.

అనంతరం విజయవాడ నగర పోలీస్ అధికారులకు, హోంగార్డు గేమ్స్ పోటీలను నిర్వహించిన పి.ఇ.టి/ కోచ్‌లకు, పెరేడ్ కమాండర్‌కు, ఉత్తమ కావాతు ప్రదర్శించి ప్రతిభ చూపిన ప్లటూన్ కమాండర్‌లకు, బ్యాడ్ మాస్టర్‌కు మరియు వ్యాఖ్యానకర్తగా వ్యవహరించిన వారికి జ్ఞాపికలు అందించి అభినందించారు.

**<u>పోలీస్ అధికారుల వివరాలు:</u>**

1) విజయవాడ నగర, క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్.
2) విజయవాడ నగర, లా & ఆర్డర్ డిసిపి-1 శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్.
3) విజయవాడ నగర, లా & ఆర్డర్ డిసిపి-2 శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్.
4) విజయవాడ నగర, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి.
5) విజయవాడ నగర, సెక్యూరిటీ వింగ్ డిసిపి శ్రీమతి ఉదయ రాణి.

**<u>హోంగార్డు గేమ్స్ పి.ఇ.టి/కోచ్‌ల్ వివరాలు:</u>**

1) శ్రీ పి.ఉసాక్ (బాక్సింగ్ కోచ్)
2) కుమారి జె.వర లక్ష్మీ (అత్లెంటిక్ కోచ్)
3) శ్రీ కె.వంశీధర్ (అత్లెంటిక్ కోచ్)

**<u>ఉత్తమ కవాతు ప్రదర్శించిన ప్లటూన్ కమాండర్:</u>**

1) యమ్.సునీల్, హెచ్.జి-1082

**<u>పెరేడ్ కమాండర్:</u>**

1) ఎన్.సాయి కుమార్, హెచ్.జి-116

**<u>బ్యాడ్ మాస్టర్:</u>**

1) శ్యామియేలు, ఎ.ఆర్.హెచ్.సి

**<u>వ్యాఖ్యాన కర్త:</u>**

1) శ్రీమతి కె.నాగమణి (ప్రిన్సిఫల్ రిటైడ్) సిద్ధార్థా మహిళా కళాశాల.

అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన హోంగార్డ్స్ ర్యాలీని విజయవాడ నగర క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, గారు జండాఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ నగర క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి-1 గజరావు భూపాల్ ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి-2 శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, సి.ఎస్.డబ్ల్యూ డిసిపి శ్రీమతి ఉదయ రాణి, హోంగార్డ్స్ కమాండెంట్ శ్రీ ఎస్.చిట్టర్యు, హోంగార్డు ఆర్.ఐ, హోంగార్డు కుటుంబ సభ్యులు మరియు హోంగార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--